క్లుప్తంగా

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామీణ గ్రంథాలయానికి ఆదివారం జక్రాన్ పల్లి లైబ్రేరియన్ నరేష్‌రెడ్డి సుమారు రూ.5వేలు విలువ గల పుస్తకాలను వితరణ చేశారు. ఉపాధ్యాయులు అంకం నరేష్, శ్రీనివాస్ రెడ్డి రమణారెడ్డి, నవీన్ బాలాగౌడ్ ఉన్నారు.

ఎమ్మెల్సీకి సన్మానం



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో ఆదివారం పీసీసీ వర్కింగ్‌ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఎడ్ల నాగరాజు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా సత్కరించారు. నాయకులు రాము, హరిబాబు, సుమన్,గణేష్, మహేందర్, రోహన్ తదితరులుపాల్గొన్నారు.

మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌కు..



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను ఆదివారం కొండ లక్ష్మన్‌బాపూజీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. కమిటీ అధ్యక్షుడు పెంట దత్తాత్రి, అమృతపూర్‌గంగాధర్, సత్యపాల్, మహేష్, రవి, గంగారాజు, భాస్కర్, వెంకటేష్, శ్రీనివాస్, కేశవేణు, గంగాధర్ పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కంఠేశ్వర్ ఇస్కాన్‌లో రామనందరాయి గౌరదాసు స్వామీజీని ఆదివారం గురుపూర్ణిమ సందర్భంగా శిష్యులు సన్మానించారు. ఇస్కాన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ జెమ్స్ ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌నాగారం: రోటరీ క్లబ్ జెమ్స్, తిరుమల నర్సింగ్ హోమ్ ఖలీల్‌వాడి సహకారంతో ఆదివారం కార్డియాక్ వైద్యులు సందీప్ రావును సన్మానించారు. క్లబ్ ప్రతినిదులు పద్మ శ్రీనివాస్, గౌరీశంకర్, సంపత్ కుమార్, అనంత్ కులకర్ణి, రంజిత్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు.

అధ్వానంగా పరిసరాలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 36వ డివిజన్‌లో పరిసరాలు అధ్వానంగా మారాయి. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పారిశుధ్య సిబ్బంది కాలనీల్లో చెత్తను తొలగించడం లేదు. దీంతో చెత్తాచెదారం పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా మారాయి. ఆదివారం స్థానిక కార్పొరేటర్ మాస్టర్ శంకర్ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

బహుజనులకు రాజ్యాధికారం రావాలి



బాల్కొండ: బహుజనులకు రాజ్యాధికారం రావాలని డీఎస్‌పీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విశారదన్ మహరాజ్ పది వేల కిలోమీటర్ల పాదయాత్ర రెండు వసంతలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఉత్సవాలను నిర్వహించారు. బహుజనుల రాజ్యాధికారం కోసం డీఎస్‌పీ అధినేత నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోన్-2 కార్యాలయం ప్రారంభమెప్పుడో?

- పనులు పూర్తయినా భవనాన్ని ప్రారంభించని అధికారులు



నగరంలో నిర్మించిన జోన్-2 సెక్షన్ కార్యాలయ భవనం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జోన్-2 గోల్ హనుమాన్ ప్రాంతంలో ఇంజినీరింగ్ సెక్షన్ ఏఈ కార్యాలయం పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఏడాది క్రితం నూతన భవనం పనులు ప్రారంభించగా.. నాలుగు నెలల క్రితమే దాదాపు పనులు పూర్తయ్యాయి. కార్యాలయ ఆవరణలో చిన్నచిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అయినా ప్రజల సౌకర్యార్థం భవనాన్ని ప్రారంభించడానికి అధికారులు ముందుకురావడం లేదు.

రూ.62లక్షల నిధులతో నిర్మాణం..

నగరంలోని జోన్-2 గోల్‌హనుమాన్ వాటర్ ట్యాంకు ప్రాంతంలో ఇంజనీరింగ్‌సెక్షన్ కార్యాలయం నిర్మాణానికి గత ఏడాది రూ. 40లక్షలతో టెండర్ ప్రక్రియ నిర్వహించారు. ఓ కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకొని పనులు చేపట్టారు. నిధులు సరిపోవని సంబంధిత అధికారులు గ్రహించి మరో రూ. 22లక్షలు కేటాయించి, పనులు పూర్తి చేయడానికి అదే కాంట్రాక్టర్‌కు టెండర్ ద్వారా ఇచ్చారు. ప్రస్తుతం భవనం పనులు పూర్తయ్యాయి. 10శాతం పనులు మిగిలినట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్‌కు మొదట పని చేసినందుకు రూ.40లక్షల బిల్లు సైతం ఇచ్చారు. కానీ రూ.22లక్షలతో చేసిన పనులకు బిల్లు రాలేదు. ఏదేమైనా భవనాన్ని అందంగా ముస్తాబు చేసి, ప్రారంభానికి సిద్ధంగా ఉంచారు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయం ప్రారంభం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం..

భవనం పనులు దాదాపు పూర్తయ్యాయి. చిన్నచిన్న పనులే మిగిలాయి.దీంతో భవనాన్ని ప్రారంభించడంలో ఆలస్యం అయింది.ఆయా పనులను కాంట్రాక్టర్ పూర్తి చేయాల్సి ఉంది.భవనాన్ని పరిశీలన చేసిన తర్వాత ప్రారంభానికి చర్యలుతీసుకుంటాం.

–ముస్తాక్, ఇంజినీరింగ్ సెక్షన్ డీఈ

వైభవంగా బోనాల పండుగ



సాయిప్రియనగర్‌కాలనీలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని సాయిప్రియనగర్‌కాలనీలో ఆదివారం బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. కాలనీలోని బంగారు మైసమ్మగుడి ఆలయానికి బోనాలను తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. కాలనీవాసులు, అలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయక్‌నగర్‌లో బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని, బోనాన్ని ఎత్తుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలలో బోనాలు ఎంతో ప్రత్యేకం అన్నారు. కార్పొరేటర్ లావణ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాగారంలో గల 300క్వార్టర్స్‌లో నిర్వహించిన బోనాల పండుగలో మేయర్ దంపతులు దండునీతూకిరన్, శేఖర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.







పోతరాజు వేషధారణలో బాలుడు.. బోనం ఎత్తిన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. బోనాల పండుగలో పాల్గొన్న మేయర్ దంపతులు

‘తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దు’

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని విద్యుత్‌శాఖ డిచ్‌పల్లి డివిజన్ ఇంజనీర్ (డీఈ, ఆపరేషన్) ఉత్తమ్ జాడే ఒక ప్రకటనలో సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నివాసాల మధ్య, పొలాల మధ్య ఏర్పాటు చేసిన కరెంట్ స్తంభాలతో పాటు తడిగా ఉన్న ఇంటి గోడలు, మోటారు స్టార్టర్లు, తెగి పడిన విద్యుత్ తీగలు, సర్వీస్ వైర్లను తాకరాదని తెలిపారు. విద్యుత్ లైన్‌కు తగులుతున్న చెట్లను కూడా ముట్టుకోరాదన్నారు. తడి చేతులతో స్విచ్ బోర్డులను ముట్టుకోవద్దని తెలిపారు. ఇంటి ఆరుబయట ఏర్పాటు చేసిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే సమయంలో ‘డిష్’ కనెక్షన్ తీసివేయాలని, టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువుల స్విచ్‌లను ఆఫ్ చేయాలన్నారు. లేదంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయి కాలిపోయే అవకాశం ఉంటుందని డీఈ వివరించారు. అలాగే కరెంటు లైన్ కింద సెల్‌ఫోన్ మాట్లాడకూడదని హెచ్చరించారు. విద్యుత్‌కు సంబంధించి ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. లేదా దగ్గరలో ఉన్న విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని డీఈ తెలిపారు.

సమాచారం..

రైతుబీమా కోసం దరఖాస్తుల ఆహ్వానం


డిచ్‌పల్లి: ఇంతవరకు రైతుబీమా చేసుకోని రైతులతో పాటు జూన్ 28వరకు కొత్తగా పట్టాదారు పాసుబుక్కులు పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని డిచ్‌పల్లి మండల వ్యవసాయాధికారి (ఏవో) రాంబాబు ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తుతో పాటు రైతు పట్టాదారు పాసుబుక్ లేదా తహసీల్దార్ డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, రైతు ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు జతచేసి క్లస్టర్ ఏఈవోకు అందజేయాలన్నారు. దరఖాస్తులకు తుదిగడువు ఆగస్టు 5 వరకు ఉందన్నారు. 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులు మాత్రమే రైతుబీమాకు అర్హులని తెలిపారు. గతంలో రైతుబీమా చేసుకున్న రైతులు బీమా లో మార్పులు చేర్పుల కోసం ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఉద్యమకారులను విస్మరించవద్దు



మోర్తాడ్: గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించవద్దని ఉద్యమకారుల మండల కమిటీ అధ్యక్షుడు యామ నర్సయ్య సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కార్యాచరణ ప్రారంభం కాలేదన్నారు. ఉద్యమకారులకు ఇంటి స్థలం, పింఛన్‌ను మంజూరి చేయాలని కోరారు.

చెరువులు, కుంటలకు జలకళ



డిచ్‌పల్లి ఖిల్లా గ్రామ చెరువులో చేరిన వరద నీరు..



ఘన్‌పూర్ గ్రామ చెరువులో..

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జిల్లావ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతన్నలకు ఊరట నిస్తున్నాయి. ఆరుతడి పంటలతో పాటు వరి నాట్లు వేసిన పంట పొలాలకు ఈ వర్షం ఊపిరి పోసింది. వర్షాకాలం ప్రారంభమైన నెలన్నర రోజుల తర్వాత కురిసిన భారీ వర్షం ఇదే కావడంతో ఒర్రెలు, వాగుల్లో వరద నీటి ప్రవాహాలు కొనసాగుతున్నాయి. దీంతో పలు గ్రామాల చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో బిజీ అయ్యారు. వరి నాట్లు చివరి దశకు చేరుకున్నాయి.

రూరల్ మండలంలో..

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని విలీన గ్రామాలైన కాలూరు, ఖానాపూర్ ముబారక్ నగర్, ప్రాంతాల్లో ఏకధాటి వర్షాలకు పంటలు మునిగాయి. ఖానాపూర్ వద్ద రోడ్లు జలమయంగా మారాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.



ఖానాపూర్ వద్ద రోడ్డుపై పారుతున్న వర్షపునీరు



పంటపొలాల్లో చేరిన నీరు

కేజీబీవీకి భారీగా దరఖాస్తులు

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ శివారులో ఉన్న కేజీబీవీలో వంట పని, గదులు శుభ్రపరిచే పనులకు భారీగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సుమారు 50 మందికి పైగా మంది దరఖాస్తు చేసుకోవడంతో పోటీ నెలకొంది. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు 61 ఏళ్ల నిబంధన ఉండడంతో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారికి అదే నిబంధనను అమలు చేస్తున్నారు. దీంతో ఇక్కడి కేజీబీవీలో హెడ్ కుక్, ఇద్దరు అసిస్టెంట్ కుక్‌లు, ఒక స్వీపర్ పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయి. వీరి స్థానంలో కొత్తవారిని నియమించడానికి ఈనెల 18 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరించారు. హెడ్ కుక్‌కు పదోతరగతి, అసిస్టెంట్ కుక్, స్వీపర్‌కు ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని నిబంధన విధించారు. వీరికి ఒక్కొక్కరికి సుమారు రూ. 9,750 వేతనం ఇవ్వనున్నారు. కేజీబీవీ ప్రభుత్వానిది కావడంతో ఒక్కసారి చేరితే శాశ్వతంగా ఉండొచ్చనే అభిప్రాయంతో చాలామంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర చోట్ల వేతనం, పనులు సక్రమంగా లభించకపోవడంతో ఈ పోస్టులకు డిమాండ్ ఏర్పడింది.

జోరు వానలోనూ విద్యుత్ మరమ్మతులు



నగరంలో మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

నిజామాబాద్‌నాగారం: రెండు రోజులుగా నగరంలో వర్షాలు కురుస్తునే ఉన్నాయి. ఈక్రమంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడగా, విద్యుత్‌శాఖ సిబ్బంది జోరు వానలోనూ విధులు నిర్వహించారు. నగర టౌన్-2 ఏడీఈ తోట రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆయా సెక్షన్‌లల్లో సిబ్బంది వర్షాన్ని సైతం లెక్క చేయకుండా మరమ్మతులు చేసి నిరంతరంగా విద్యుత్ సరఫరా అందించారు. నగరంలోని సుభాష్‌నగర్ ఫీడర్11కేవీ ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో శనివారం రాత్రి మరమ్మతులు చేపట్టారు. అలాగే డీ–2సెక్షన్‌లో సీహెచ్ ఫీడర్ లెవెన్ కేవీ ఫెయిల్ కావడంతో ఇన్సులేటర్ మార్చి విద్యుత్ పునరుద్ధరించారు. ఏఈలు గంగాశేఖర్, సుమిత్, శ్రీనివాస్, అజర్, ఫోర్‌మెన్‌లు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు, జూనియర్‌లైన్‌మెన్‌లు ఉన్నారు.

నేటి చిత్రం..

బురద రోడ్లు.. రాకపోకలకు ఇక్కట్లు..



సాయినగర్‌లో అధ్వానంగా మారిన రోడ్డు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 7వ డివిజన్ పరిధిలోగల సాయినగర్‌లో రోడ్లు బురదమయంగా మారాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇక్కట్లు ఎదరవుతున్నాయి. కాలనీలోని రోడ్లపై గుంతలు ఏర్పడగా, వర్షపు నీరు గుంతల్లో నిలిచిఉంటుంది. ఈక్రమంలో వాహనదారులకు గుంతల లోతు ఏర్పడక, ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ఆధ్యాత్మికం

గ్రామ దేవతలకు జలాభిషేకం



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. అంతకుముందు గ్రామస్తులు గంగాజలాలను, బోనాలను డప్పువాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని జలాభిషేకం చేశారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. మాజీ ఎంపీపీ దీకొండ హరిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంగు బాలయ్య, వీడీసీ చైర్మన్ ఇంద్రగౌడ్, సాగర్, గొల్ల మొత్తెన్న, అజయ్ పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



సిరికొండ: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం భక్తులు వైభవంగా నిర్వహించారు. తాళ్లరామడుగు రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు. సిరికొండలో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ దాసు సత్సంగంలో గీతాపారాయణం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.



నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవ నగర్ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణిమ వేడుకలు ఘనవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బోర్గం(పి) శివారులో గల లక్ష్మీగణపతి ఆలయంలో శంకరాచార్యులు, భారతీ తీర్థస్వామి, విధిశేఖర భారతి మహాస్వామి పాదుకలకు పూజలు నిర్వహించారు. బజరంగ్‌దళ్ ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యలో గురువులను సన్మానించారు. అలాగే రామకృష్ణ ధ్యానమందిరం, మల్లారం దత్తత్రేయ ఆశ్రమంలో గురు పౌర్ణిమ వేడుకలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన



నిజామాబాద్‌అర్బన్: మాధవనగర్‌లోని పార్చున్ విల్లాలో నూతనంగా నిర్మించిన బంగారు మైసమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన భక్తిశ్రద్ధలతో చేశారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమలు నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించారు. కాలనీవాసులు ప్రశాంత్, శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముసలమ్మ చెరువు పరిశీలన

మోర్తాడ్: మోర్తాడ్‌లోని ముసలమ్మ చెరువును పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జక్కం అశోక్ ఆదివారం పరిశీలించారు. వర్షాలతో చెరువులోకి నీరు వచ్చి చేరుతుండగా పరిసరాలు ఎలా ఉన్నాయని పరిశీలించారు. చెరువు వద్దకు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వీడీసీ ఉపాధ్యక్షుడు నూతుల రాజేందర్, సభ్యుడు సబ్బని సంపత్ తదితరులు ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,300	వెండి (కిలో)	93,000
22 క్యారెట్స్	68,542	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	48	70	గాజరుగడ్డ	30	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	20	40	దోసకాయ	15	30
దొండకాయ	12	24	ఆలుగడ్డ	30	50
జిల్లేనుకాయ	60	90	గోబిగడ్డ	35	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	35	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	75	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి-2898 2డీ(తెలుగు) - 1.00, 7.25
స్క్రీన్-2	భారతీయుడు-2(తెలుగు) -10.20 కల్కి-2898 2డీ(తెలుగు) -4.10, 10.40 - డార్లింగ్(తెలుగు)-1.15
స్క్రీన్-3	కల్కి-2898 2డీ(తెలుగు) -10.20 భారతీయుడు-2(తెలుగు)-1.45,10.45 డార్లింగ్(తెలుగు)-7.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)- 11.00,6.30 కల్కి-2898 ఏడీ(హిందీ)-2.45 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	బాడ్‌న్యూస్(హిందీ)-10.45, 1.50,7.25,10.30 కిల్(హిందీ)- 4.55
స్క్రీన్-3	ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15 డార్లింగ్(తెలుగు)-1.05,7.00,10.20 జెస్ట్ ఏ మినిట్(తెలుగు)- 4.25
స్క్రీన్-4	డార్లింగ్(తెలుగు)-10.40 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-2.00 7.30 ది బర్త్‌డే బాయ్(తెలుగు)-4.50 పేక మేడలు(తెలుగు)-10.20
దేవి	భారతీయుడు-2 (తెలుగు)
నటరాజ్	క్రైమ్ రీల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)